- మల్దకల్ మండలంలో పర్యటన
- పురుగు ఆశించడానికి గల కారణాలపై ఆరా




# పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



సద్దలోనిపల్లి సమీపంలో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

మల్దకల్ (గద్వాల): పత్తి పంటలకు ఆశించిన గులాబీ రంగు పురుగు నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించేందుకు శాస్త్రవేత్తల బృందం మంగళవారం పత్తి పంటలను పరిశీలించారు. మండలంలోని పెద్దపల్లి, బూడిదపాడు, అమరవాయి, సద్దలోనిపల్లి, మల్దకల్ గ్రామాల సమీపంలోని పత్తి పొలాలను ఐసీఏఆర్ - ఎన్‌బీఏఐఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ రమ్య, లక్ష్మి, లింగా, కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు బీటీ రకం పత్తి పంటకు ఆశించిన గులాబీ రంగు పురుగు ఆశించడానికి గల కారణాలపై ఆరా తీశారు. పురుగుల నిర్మూలనకు తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయాధికారులు సూచించిన సలహాలు పాటిస్తున్నా పురుగు నివారణ కావడం లేదని రైతులు చెప్పగా.. పురుగుల నివారణకై పూర్తి స్థాయిలో పరిశోధనలు చేసి నివారణ చర్యలు తెలియజేస్తామని చెప్పారు. ఏఓ శ్రీలత, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈఓలు, రైతులు ఉన్నారు.

## మొక్కజొన్నలో కత్తెర పురుగు



పంటను పరిశీలిస్తున్న అధికారులు

అలంపూర్: మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశిస్తున్నట్లు మహబూబ్‌నగర్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ బాబు తెలిపారు. ఉండవల్లి మండలంలోని కలుగోట్ల, పుల్లూరు గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న, పత్తి పంటను రామకృష్ణబాబుతో పాటు టీటీడీ సైంటిస్ట్ అర్చన, ఏడీఏ సక్రియా నాయక్ మంగళవారం పరిశీలించారు. వర్షాధారంగా సాగు చేసిన, ఆలస్యంగా సాగు చేసిన పంటలో కత్తెర పురుగు, లద్దె పురుగును గుర్తించినట్లు తెలిపారు. వీటి నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరాకు 4 నుంచి 5 కేజీలను మొక్క సుడుల్లో పడేలా వేసుకోవాలని సూచించారు. నొవల్యూరాన్ లేదా ఇండాక్సికార్బ్ లేదా కొరాజిన్ పిచికారీ చేయాలని తెలిపారు. పురుగు తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ఇమామెక్టిన్ బెంజాయేట్, నొవాల్యూరాన్ కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. తవుడు 10 కేజీలు, బెల్లం 2 కేజీలు, థయోడికార్బ్ 100 గ్రాములతో కలిపి చేసి విషపు ఎరను జొన్న సుడుల్లో వేయాలని సూచించారు. ఆ తర్వాత పత్తి సాగు చేసిన రైతులకు లింగాకర్షణ బుట్టలు అందజేశారు. ఏఓ శ్రీలత, ఏఈఓలు సమీన, పరమేష్ గౌడ్‌తో పాటు నరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గులాబీ రంగు పురుగును నిర్మూలిద్దాం